
www.prajasakti.com
ప్రజాశక్తి
సోమవారం 13 ఫిబ్రవరి 2023





డిఇఒ బాధ్యతలు స్వీకరణ

నెల్లూరు : జిల్లా విద్యాశాఖాధికారిగా నియమితులైన ఆర్‌ఎస్‌.గంగాభవాని ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. ఎంఎల్‌సి ఎన్నికలకు సంబంధించి ఓటర్లుగా పేర్లు నమోదు చేసుకొనే సమయంలో అధికార పార్టీకి అనుకూలంగా వ్యవహరించలేదన్న కారణంగా ప్రభుత్వం డిఇఒను బదిలీ చేయడంతో ఖాళీగా ఉన్న ఈ పోస్టుకు గత కొన్ని రోజులుగా ఇన్‌ఛార్జి డిఈఒగా ఆర్‌జెడి వ్యవహ రిస్తున్న సంగతి అందరికీ తెలిసిందే. ఎంఎల్‌సి ఎన్నికలకు సంబంధించిన నోటిఫికేషన్‌ ప్రభుత్వం విడుదల చేసిన వెంటనే డిఇఒ పోస్టును భర్తీ చేసే క్రమంలో ప్రభుత్వం శనివారం ఉత్తర్వులు జారీ చేసింది. డిఇఒగా బాధ్యతలు స్వీకరించిన వెంటనే ఆమె వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డిని ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో మౌళిక వసతుల కల్పనకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు.



బాధ్యతలు స్వీకరిస్తున్న డిఇఒ గంగా భవాని

అజీజే అభ్యర్థి..శ్రీధర్‌రెడ్డి మాకొద్దు..!

○మూడేళ్లు టిడిపిని ఇబ్బంది పెట్టారు..○టిడిపి నేతల ఆగ్రహం

ప్రజాశక్తి -నెల్లూరు ప్రతినిధి

నెల్లూరు రూరల్‌ టిడిపి అభ్యర్థిగా 2024లో అబ్దుల్‌ అజీజ్‌ అభ్యర్థిగా ఉండాలని, కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి మాకొద్దని టిడిపి నెల్లూరు రూరల్‌ నాయకులు, కార్యకర్తలు ముక్తకంఠంతో నినదించారు. ఆదివారం టిడిపి జిల్లా కార్యాలయంలో నెల్లూరు రూరల్‌ నియో జకవర్గ సమావేశం నిర్వహించారు. ముందుగా ఆపార్టీ నేతలు, కార్యకర్తలు మాట్లాడారు. నెల్లూరు రూరల్‌ ఎంఎల్‌ఏగా కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి టిడిపి కార్యకర్తలను మానసికంగా, ఆర్థికంగా ఇబ్బందులు పెట్టారన్నారు. అనేక మందిపై దాడులు చేశారని, వ్యాపారాలు దెబ్బ తీయాలని చూశారని, అలాంటి వ్యక్తిని టిడిపిలోకి ఆహ్వా నించవద్దన్నారు. చంద్రబాబు నాయుడు, లోకేష్‌బాబు ఈ విషయాలు దృష్టిలో పెట్టుకొని పార్టీని కాపాడాలని కోరారు. అజీజ్‌ను అభ్యర్థిగా ప్రకటిస్తే, తాము అసెంబ్లీకి పంపుతామన్నారు. నెల్లూరు పార్లమెంట్‌ నియోజకవర్గ అధ్యక్షులు అబ్దుల్‌ అజీజ్‌ మాట్లాడుతూ .ప్రజాసేవ చేసే వారిని టిడిపి ఆహ్వానిస్తుందని చంద్రబాబు చెప్పారని, అయితే దుర్మార్గాలు చేసే వారిని, ప్రజలను వేధించేవారిని వ్యాపారస్తులను బెదిరించేవారిని, ప్రాణాలు తీసేవారిని, అధికారులను భయభ్రాంతులకు గురి చేసే వారిని, క్రికెట్‌ బెట్టింగులకు పాల్పడేవారిని సింగిల్‌ నెంబర్లు ఆడించే వారిని, గంజాయి అమ్మేవారిని, దొంగ కేసులు పెట్టే వారిని తెలుగుదేశం ఆహ్వా నించదన్నారు. ఎవరైనా ఇంట్లో మొక్కలు నాటితే పూల పండ్ల మొక్కలు నాటుకుంటామని, అంతేగానీ గంజాయి మొక్కలు నాటుకోమని, అలాగే గంజాయి మొక్కలను నాటే వ్యవస్థ తెలుగుదేశం పార్టీలో లేదని తెలిపారు. తెలుగుదేశం పార్టీ విలువలతో, నియమాలతో కూడిన పార్టీ అని, ప్రజలకు సేవ చేయాలని అందరి సామాజిక న్యాయం కల్పించాలన్న ఉద్దేశ్యంతో వచ్చిన పార్టీ అన్నారు. అందులోకి ఎవరిని పడితే వారిని ఆహ్వానించబోమని తెలిపారు చంద్రబాబు, లోకేష్‌ బాబులు ఎంతో స్పష్టమైన ఆలోచనలతో ఉన్నారని, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలపై దాడి చేసిన వారిని అక్రమ కేసులు బనాయించిన వారు తగిన మూల్యం చెల్లించుకునేలా చేస్తారన్నారు. రూరల్‌ ప్రజల ఆందోళన, ఆవేదనలో అర్థం ఉందన్నారు. దానిపై క్లారిటీ ఇవ్వాల్సిన అవసరం తనకు ఉందన్నారు. వైసిపి నేతలు ఒకరిపై ఒకరు బురద చల్లుకుంటున్నారని, ఒకరి పాపాలు ఒకరు చెప్పుకుంటున్నారని, దానిని ఆస్వాదిస్తూ ఉందామని తెలిపారు కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి చేరికపై చంద్రబాబు, లోకేష్‌తో మాట్లాడానని, అసలు ఈ సంభాషణ వారి మదిలో కూడా లేదని, రూరల్‌ నేతలు కార్యకర్తలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. రూరల్‌ టిడిపి నేతలను ఎంతగానో ఇబ్బందులకు గురి చేశారని, అక్రమ కేసులు బనాయించారని, ప్రాణాలు తీయబోయారని, మున్సిపల్‌ ఎన్నికల్లో పోటీ చేశారని కుటుంబ సభ్యుల ఉద్యోగాలు తీసేసారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇవన్నీ చంద్రబాబు లోకేష్‌బాబు మర్చిపోలేదని, సమయం కోసం వేచి చూస్తున్నారని తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం రాగానే టిడిపి కార్యకర్తలకు జరిగిన నష్టాలకు ప్రతీకారం ఉంటుందని తెలిపారు. ఈ సమావేశానికి టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర్లు రెడ్డి అధ్యక్షత వహించారు. మాజీ ఎమ్మెల్యే కంభం విజయరామిరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి జెన్నీ రమణయ్య, గున్నయ్య, రాజా నాయుడు పెంచల నాయుడు, మేకల నరేంద్ర రెడ్డి, సురేంద్రబాబు, సాబీర్‌ ఖాన్‌, కంటే సాయి, జలదంకి సుధాకర్‌, అసిఫ్‌ పాషా, గంగాధర్‌, మాతంగి కష్ణ, రమేష్‌ చౌదరి, కప్పిర శ్రీనివాసులు, భూ లక్ష్మి, అల్లాబక్షు, శ్రీనివాస్‌ యాదవ్‌, రేవతి, వనజా రెడ్డి, సుబ్బరాజు, జగన్‌, మిర్చి రవి, సికరి భాస్కర్‌, వెంకట రమణా రెడ్డి, శ్రీహరి రెడ్డి పాల్గొన్నారు.



టిడిపి విస్తృత స్థాయి సమావేశంలో మాట్లాడుతున్న అబ్దుల్‌ అజీజ్‌



మాట్లాడుతున్న సిఐటియు నగర కార్యదర్శి జి నాగేశ్వరరావు

'చలో ఢిల్లీ' కార్యక్రమాన్ని జయప్రదం చేయండి : సిఐటియు


ప్రజాశక్తి-నెల్లూరు : కార్మిక, కర్షక, ఉద్యోగ, ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఏప్రిల్‌ 5న జరిగే చలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సిఐటియు నగర కార్యదర్శి జి నాగేశ్వరరావు కార్మికులకు పిలుపునిచ్చారు. ఆదివారం పప్పుల వీధిలోని మున్సిపల్‌ పార్కులో చెక్క రిక్షా కార్మికుల యూనియన్‌ జనరల్‌ బాడీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా నాగేశ్వరరావు నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్మిక చట్టాల సవరణ పేరుతో కార్మికుల హక్కులను కాలరాస్తోందన్నారు. వ్యవసాయ చట్టాల పేరుతో రైతులు నడ్డి విరిచేందుకు ఈ ప్రభుత్వం చేసిన ప్రయత్నాన్ని దేశ రైతులు తిప్పి కొట్టిన విషయం అందరికీ తెలిసిన విషయమన్నారు. నిరుద్యోగ సమస్యను పరిష్కరిం చడంలో మోడీ ప్రభుత్వం విఫలమైందన్నారు. ధరల నియంత్రణ లోనూ చతికిలబడిందన్నారు. రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వానికి కొమ్ముకాస్తూ సామాన్యులపై భారాలు మోపుతుందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న దుర్మార్గపు విధానాలను నిరసిస్తూ ఏప్రిల్‌ 5వ తేదీన దేశ రాజధాని ఢిల్లీలో జరిగే మహా ప్రదర్శనలు కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలన్నారు. మార్చి 13న జరిగే ఎంఎల్‌సి ఎన్నికల్లో పిడిఎఫ్‌ అభ్యర్థులను గెలిపిం చేందుకు కార్మికులు కృషి చేయాలన్నరు. పట్టభద్రుల అభ్యర్థి మీగడ వెంకటేశ్వర రెడ్డి, ఉపాధ్యాయ అభ్యర్థి పి బాబురెడ్డిలను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. చెక్క రిక్షా యూనియన్‌ నాయకులు శ్రీనివాసులు అధ్యక్షతన జరిగిన ఈ జనరల్‌ బాడీ సమావేశంలో సిఐటియు ఆఫీస్‌ బేరర్‌ పి సుధాకర్‌, కొట్టుముతా వర్కర్స్‌ యూనియన్‌ నాయకులు రత్నం పాల్గొన్నారు.

'కెజిబివి' ఉపాధ్యాయులకు

మినిమం టైం స్కేల్‌ ఇవ్వాల్సిందే..!

పిడిఎఫ్‌ పట్టభద్రుల ఎంఎల్‌సి అభ్యర్థి మీగడ వెంకటేశ్వర్లురెడ్డి

ప్రజాశక్తి-నెల్లూరు



మీగడ వెంకటేశ్వర్లురెడ్డి

కెజిబివిలలో పనిచేస్తున్న బోధన సిబ్బందికి రాష్ట్ర ప్రభుత్వం మినిమం టైం స్కేల్‌ అమలు చేయాలని పిడిఎఫ్‌ ఎంఎల్‌సి పట్టభద్రుల అభ్యర్థి మీగడ వెంకటేశ్వరరెడ్డి డిమాండ్‌ చేశారు. ఈ మేరకు ఆదివారం ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. 2016 నుంచి వేతన సవరణ చేయకుండా ప్రభుత్వం కెజిబివిలలో పనిచేస్తున్న వారికి తక్కువ వేతనాన్నీ అందజేస్తున్నట్లు తెలిపారు. ఇప్పుడు కేవలం 23శాతం పెంచు తున్నట్లు ప్రభుత్వం ప్రకటించడాన్ని ఆయన ఖండించారు. 2016 నుంచి దేశంలో ,రాష్ట్రంలో నిత్యావసర వస్తువుల ధరలు 100 శాతం పైగా పెరిగాయన్నారు. అందుకు అనుగుణంగా వీరికి జీతాలు పెంచకుండా 23 శాతం జీతాలు పెంచి ప్రభుత్వం గొప్పగా చెప్పుకోవడం సరికాదన్నారు. రాష్ట్రంలో ఒప్పంద అధ్యాపకులు, ఉపాధ్యాయులు మినిమం టైం స్కేల్‌ తీసుకుంటున్నారన్నారు. అయితే కస్తూర్బా గాంధీ విద్యాలయాల్లో పనిచేసే సిఆర్‌టి లకు తక్కువ వేతనం అందజేస్తు న్నారన్నారు. వారిచేత ప్రభుత్వం వెట్టిచాకిరి చేయిస్తుం దన్నారు. ఇతర రెసిడెన్షియల్‌ పాఠ శాలలు పనిచేసే కాంట్రాక్ట్‌ లెక్చరర్లు ఉపాధ్యాయులకు టి జి టి లకు రూ.44,570 ,పి జి టి లకు రూ. 48,440 , జూ అధ్యాపకులకు రూ. 54,060 చెల్లిస్తుంచగా కె జి బి వి పాఠశాలల్లో రూ. 26,759, రూ.34,139, రూ.24,000 చెల్లిస్తున్నట్లు తెలిపారు. ఇది అన్యాయ ంమన్నారు. సరైన పనివేలలు ప్రకటించకుండా ఉదయం 6 గం రాత్రి 9 గం వరకు వారితో పనిచేయించుకుంటూ తక్కువ వేతనాలు ఇవ్వడం సరికాదన్నారు. కెజి బి వి స్కూళ్లకు రెగ్యులర్‌ పోస్టులు కేటాయించి రెగ్యులర్‌ టైం స్కేల్‌ ఇవ్వాలన్నారు. అప్పటి వరకు మినిమం టైం స్కేల్‌ ప్రకటించాలని డిమాండ్‌ చేశారు. నైట్‌ డ్యూటీ చూస్తున్న టీచర్‌కు ప్రత్యేక గది కేటయిం చాలన్నారు. విద్యార్థినుల సంక్షేమం కోసం ప్రత్యేకంగా వార్డెన్‌ను నియమించి రాత్రి బస ఏర్పాటు చేసి సిఆర్‌పిలను తప్పించాలన్నారు. ఇప్పటికైనా సిఆర్‌టిలకు నిర్దిష్ట పని వేళలు ప్రకటించాలన్నారు.కెజిబివి ఉపాధ్యాయుల సమస్యలపై 2006 నుంచిఉద్యమ నాయకుడుగా వారితో కలిసి పని చేసిన అనుభవం తనకు ఉందన్నారు. దీనిని గుర్తించి కెజిబివిలు తమ మొదటి ప్రాధాన్యత ఓటు తనకు వేసి గెలిపించాలని కోరారు. కెజిబివిల సమస్యల పరిష్కారం కోసం చిత్తశుద్ధితోకృషి చేస్తానని తెలిపారు.

'స్పందన' రద్దు

ప్రజాశక్తి -నెల్లూరు :నేడు జరిగే 'స్పందన' కార్యక్రమాన్ని రద్దు చేశారు. ఈ మేరకు డిఆర్‌ఒ వెంకటనారాయణమ్మ ఓ ప్రకటన విడుదల చేశారు. ఎంఎల్‌సి ఎన్నికల నేపథ్యంలో స్పందన కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు తెలిపారు. తిరిగి ఎంఎల్‌సి ఎన్నికల ఫలితాల అనంతరం 'స్పందన' కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించాలని కోరారు. కార్పొరేషన్‌ కార్యాలయంలోనూ జరిగే స్పందన కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు కమిషనర్‌ హరిత ఓ ప్రకటనలో తెలిపారు.

మైనారిటీలపై ప్రత్యేక శ్రద్ధ

ఎంఎల్‌ఎ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి

ప్రజాశక్తి -నెల్లూరు :ముస్లిం మైనారిటీలకు తన మనసులో ప్రత్యేక స్థానం ఉంటుందని, పిలిస్తే పలికే శాసనసభ్యునిగా గత 9 ఏళ్లుగా వారికి అందుబాటులో ఉన్నానని ఎంఎల్‌ఎ కోటంరెడ్డి శ్రీధర్‌ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం రూరల్‌ ఎంఎల్‌ఎ కార్యాల యంలో ముస్లిం నాయకులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కష్ట నష్టాల్లో తనకు తోడుగా ఉన్న అందరికి మనస్ఫూర్తిగా కతజ్ఞతలు తెలుపు తూన్నానని తెలిపారు. భవిష్యత్తులో మరింత అండగా ఉంటానని హామీ ఇచ్చారు. కొంత మంది మిత్రులు, శ్రేయోభిలాషులు, నాయకులు తనతో మాట్లాడుతూ తొందర పడ్డానని, ఎన్నికలకు ఒక నెల ముందు 2 నెలల ముందో నిర్ణయం తీసుకోవాల్సిందని సూచించారన్నారు. వారందరికీ ఒక్కటే సమాధానం చెప్పానన్నారు. అనుమానించినచోట, అవమానించిన చోట ఉండకూడదని భావించి 15 నెలల అధికారం వదులుకొని వైదొలిగానన్నారు. బరా షాహిద్‌ దర్గా, షాది మంజిల్‌ నిర్మాణం, మైనారిటీ గురుకుల పాఠశాల నిర్మాణం తదితర సమస్యల పై 17వ తేదీన మన కార్యాలయంలో జరిగే నిరసన కార్యక్రమంలో అందరూ పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.. పార్టీ ఏదైనా జెండా ఏదైనా శ్రీధర్‌ రెడ్డి తోనే ఉంటాం మళ్ళీ ఎంఎల్‌ఏగా గెలిపించుకుంటామని ధీమా వ్యక్తంచేశారు. ముస్లిం మత పెద్దలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంఎల్‌ఎ శ్రీధర్‌రెడ్డి

కోడూరు తీరంలో పర్యాటకుల సందడి

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు :పర్యాటకుల రాకపోకలతో మండలంలోని కోడూరు సాగర తీరంలో ఆదివారం కోలాహల నెలకొంది. పర్యాటకులను ఆకట్టుకునే విషయంలో మైపాడు బీచ్‌ తర్వాతి స్థానాన్ని కోడూరు బీచ్‌ నిలుస్తోంది. సహజ సిద్ధమైన ఇసుక తిన్నెలతో తీరం పర్యాటకులను కనువిందు చేస్తోంది. జిల్లా వ్యాప్తంగా ప్రజలు ఈ తీరానికి వస్తుంటారు. కుటుంబాల సమేతంగా తరలి రావడంతో తీరంలో పండుగ వాతావరణం నెలకొంది. యువత పెద్ద సంఖ్యలో తరలి వచ్చింది. ఉదయం నుంచి సాయంత్రం వరకు ప్రజల పర్యాటకులు రాకపోకలు సాగించారు. ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా ఎస్‌ఐ కె. ఇంద్రసేనా రెడ్డి సారథ్యంలో తీరం వెంబడి గట్టి పోలీస్‌ బందోబస్తు ఏర్పాటు చేశారు.

ఘనంగా విగ్రహ ప్రతిష్ట

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు :దైవ చింతనలో మానసిక ప్రశాంతత లభిస్తుందని వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం తోటపల్లి గూడూరు మండలం, సౌత్‌ ఆములూరు గ్రామంలో నూతనంగా నిర్మించిన కోదండ రామస్వామి దేవస్థానంలో విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో మంత్రి కాకాణి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. పూజలు నిర్వహించారు. గ్రామ స్తులు మంత్రి గోవర్ధన్‌ రెడ్డికి శాలువా కప్పి పూలమాలతో ఘనంగా సన్మానించారు. వైసిపి రాష్ట్ర కార్యదర్శి, విజయ డైరీ మాజీ చైర్మన్‌ చిల్లకూరు సుధీర్‌ రెడ్డి, ఎఎంసి డైరెక్టర్‌ మన్నెం సుబ్రహ్మణ్యం గౌడ్‌, సర్పంచ్‌ తలమంచి సురేంద్ర బాబు ఉన్నారు.

గీత కార్మికుడికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి -పొదలకూరు :కల్లుగీస్తూ ఇటీవల ప్రమాదవశాత్తూ తాటి చెట్టు మీద నుంచి కాలు జారీ కింద పడి,గాయపడిన మండలంలోని తాటిపర్తి గ్రామానికి చెందిన కల్లుగీత కార్మికుడు వెంపులూరు పెంచల నరసయ్య గౌడ్‌ ను, జిల్లా గౌడ సంఘం ప్రతినిధులు ఆదివారం పరామర్శించారు. రూ 10 వేలు ఆర్థిక సాయం చేశారు. ఆ సంఘం జిల్లా సంఘం అధ్యక్షులు తోట ప్రభాకర్‌ గౌడ్‌ పర్యవేక్షణలో జిల్లా గౌడ్‌ సంఘం వర్కింగ్‌ ప్రెసిడెంట్‌ కోసూరు రాజశేఖర్‌ గౌడ్‌ , జిల్లా ఉపాధ్యక్షులు ఉప్పల రామకష్ణ గౌడ్‌ , సీనియర్‌ గౌడ నాయకులు తాతా రమణయ్య గౌడ్‌ ,యువత గౌరవ అధ్యక్షులు తాళ్ల రాజ గౌడ్‌ తదితరులు పెంచల నరసయ్యను పరామర్శించారు.



ఆలయ నిర్మాణ పనులు పరిశీలన

ప్రజాశక్తి -కందుకూరు :స్థానిక అంకమ్మ తల్లి ఆలయ నిర్మాణ పనులు ఎంఎల్‌ఎ మానుగుంట మహీధర్‌ రెడ్డి ఆధ్వర్యంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా జరుగుతున్నాయి. ఆదివారం డిఎస్‌పి కండే శ్రీనివాసరావు అంకమ్మ తల్లి ఆలయాన్ని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ నిర్మాణ పై కప్పును పరిశీలించారు. ఆలయ నిర్మాణం చక్కగా జరుగుతుందని, ఆలయ శిల్ప సౌందర్యం బాగుందని కితాబిచ్చారు.

జనసేనలో జగడం..!

-వినోద్‌ సస్పెండ్‌ అంటూ ప్రకటన
-ఆ అధికారం లేదని ఖండన
-కార్యకర్తల్లో అయోమయం

ప్రజాశక్తి -నెల్లూరు ప్రతినిధి

జనసేనలో ఇద్దరు నేతల మధ్య జగడం బయట పడింది. ఓ కేసు విషయంలో ఎఫ్‌ఐఆర్‌ బుక్‌ కావడంతో ఆదే అదునుగా ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు మనుక్రాంత్‌రెడ్డి నగర అధ్యక్షులు కేతంరెడ్డి వినోద్‌రెడ్డిని పార్టీ నుంచి సస్పెండ్‌ చేసినట్లు ఓ ప్రకటన విడు దలైయింది. దీంతో ఒక్కసారిగా జనసేనలో ఏం జరుగు తుందోననే కార్యకర్తలు, నాయకుల్లో అలజడి మొదలైయింది. జనసేన పార్టీకి కేతంరెడ్డి వినోద్‌రెడ్డి బ్రాండ్‌గా కొనసాగుతున్నారు. గత ఎన్నికల్లో నెల్లూరు నగరం నుంచి అభ్యర్థిగా పోటీచేశారు. జనసేన అధినేత పవన్‌కళ్యాణ్‌తోనూ మంచి సంబంధాలున్నాయి. రాష్ట్రంలో ఏ జనసేన నాయకులు, కార్యకర్తలు చేయని కార్యక్రమం చేస్తూ అధినేత దృష్టిలో ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారు. వచ్చే ఎన్నికల్లో పవన్‌కళ్యాణ్‌ను ముఖ్యమంత్రిగా చేయాలని ప్రవనన్న ప్రజాబాట పేరుతో ప్రజల్లో తిరుగుతున్నారు. ఎడతెరుప లేకుండా 272 రోజుల నుంచి కార్యక్రమం చేస్తున్నారు. రాష్ట్రంలోని ఆపార్టీ నేతలు, కార్యకర్తలకు ఈ కార్యక్రమం ఉత్సహం నింపుతోంది. ఆర్థిక భారమైన పవన్‌కళ్యాణ్‌ దృష్టిలో పడడంతోపాటు, పార్టీలో కొంత జోష్‌ నింపుతున్నారు. గత ఎన్నికల్లో మనుక్రాంత్‌రెడ్డి నెల్లూరు రూరల్‌ అభ్యర్థిగా పోటీచేశారు. ఆయన పేరుకు జిల్లా అధ్యక్షులుగా ఉన్నప్పటికీ పార్టీని నెల్లూరు నగర నియోజ కవర్గంలో ప్రజల్లోకి తీసుకుపోవడంతో వినోద్‌రెడ్డి గట్టిగా పనిచేస్తున్నారు. ఇలాంటి సమ యంలో పార్టీలో జరిగిన చిన్నపాటి వివాదాన్ని జరిగింది. కేసులు పెట్టుకున్నారు. దీనిని సాకుగా చూపించి, రాష్ట్ర స్థాయిలో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకొని, పార్టీలో గట్టిగా పనిచేస్తున్నారని చెబుతోన్న వినోద్‌రెడ్డిని పార్టీ నుంచి సస్పెండ్‌ చేస్తున్నాని ప్రకటించడంతో ఆపార్టీలో విభేదాలు భగ్గుమంటున్నాయి. తమ నేత పై చర్యలు తీసుకునే అధికారం అధినేత పవన్‌కళ్యాణ్‌, నాదేండ్ల మనోహర్‌లకుకు ఉందని, మనుక్రాంత్‌ ఎవరు అని వినోద్‌రెడ్డి గ్రూపునకు చెందిన నేతలంటున్నారు. వినోద్‌రెడ్డి ఇవేవీ పట్టించుకోకుండా ఆదివారం 47వ డివిజన్‌లో పవనన్న ప్రజాబాట నిర్వహించారు. తమ కార్యక్రమం చివరి వరకు జరుగుతుందని చెప్పారు. దీంతో జనసేనలో జగడం ముదిరింది. నాయకులు, కార్యకర్తల్లో అమోయమం నెలకుంది. ఆపార్టీ అధిష్టానం రంగంలోకి దిగితేనే ఈ సమస్యకు పరిష్కారం దొరికేలా ఉంది.



272వ రోజు ప్రజాబాటలో కేతంరెడ్డి వినోద్‌రెడ్డి

యువగళం పాదయాత్రలో 'ఇంటూరి'

ప్రజాశక్తి -కందుకూరు :చిత్తూరు జిల్లా గంగాధర నెల్లూరు నియోజకవర్గంలోని మూలకంద్రిక వద్ద పాదయాత్ర చేస్తున్న టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌ను కందుకూరు నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి ఇంటూరి నాగేశ్వ రరావు ఆదివారం సాయంత్రం కలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన పాదయాత్ర పాల్గొన్నారు. లోకేష్‌ పాదయాత్రకు అపూర్వ స్పందన లభిస్తోందని, వివిధ వర్గాల ప్రజలు ఆయనను కలిసి సంఘీభావం తెలపడంతో పాటు సమస్యలు చెప్పుకుంటున్నారని నాగేశ్వరరావు తెలిపారు. కందుకూరు పట్టణం, ఉలవపాడు మండల టిడిపి నాయకులు నాగేశ్వరరావుతో కలిసి పాదయాత్రలో పాల్గొన్నారు.



లోకేష్‌తో కలిసి పాదయాత్రలో నడుస్తున్న ఇంటూరి



నూతన కమిటీ సభ్యులు

ఆంధ్రప్రదేశ్‌ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం

నూతన కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి-నెల్లూరు : ఆంధ్రప్రదేశ్‌ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం రూరల్‌ నూతన కమిటీ అధ్యక్ష, కార్యదర్శులుగా ఎస్‌.అంకమరాజు, ఆర్‌ శ్రీనివాసులు ఎన్నికయ్యారు. ఆదివారం నగరంలోని జెట్టి శేషారెడ్డి విజ్ఞాన కేంద్రంలో ఎపిజిఈఎ రూరల్‌ శాఖకు ఎన్నికల ప్రక్రియ నిర్వహించారు. ఈ ఎన్నికలకు బి. సుధాకర్‌ అధికారిగా వ్యవహరించారు. ప్రశాంతమైన వాతావరణంలో గ్రామీణ ఉద్యోగులు ఉత్సాహంగా పాల్గొని తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ ఎన్నికలలో సహాధ్యక్షులుగా జి శ్రావణ్‌ , కార్యనిర్వాహక కార్యదర్శిగా పి శ్రీనివాసులు రెడ్డి, కోశాధికారిగా జె సురేష్‌ ఎన్నికయ్యారు. వివిధ శాఖలకు చెందిన ప్రభుత్వోద్యోగులు ఏడుగురు ఉపాధ్యక్షులు , ఏడుగురు సంయుక్త కార్యదర్శులు ఎన్నికైనట్లు ఎలక్షన్‌ అధికారి ప్రకటించారు. నూతన కార్యవర్గాన్ని ఎపిజిఈఎ రాష్ట్రసలహాసంఘం చైర్మన్‌ చొప్పా రవీంద్ర బాబు, జిల్లా అధ్యక్ష కార్యదర్శిలు వై రమణారెడ్డి , వై మల్లికార్జునలు అభినందించారు.

వైసిపి సోషల్‌ మీడియా కన్వీనర్లు నియామకం

ప్రజాశక్తి - లింగసముద్రం : మండలం వైసిపి సోషల్‌ మీడియా కన్వీనర్‌గా లింగసముద్రం గ్రామానికి చెందిన కొల్వపల్లి శ్రీకాంత్‌ను నియమించారు.కో కన్వీనర్లుగా కిలారి సంతోష్‌, సుంకిరెడ్డి రాహుల్‌రెడ్డి ,గంగోలు మణి, హరిబాబు, చంద్రశేఖర్‌లను నియమించారు మండల సోషల్‌ మీడియా కన్వీనర్‌గా తనను ఎంపిక చేసినందుకు ఎంఎల్‌ఎ మానుగుంట మహీధర్‌రెడ్డి శ్రీకాంత్‌ కృతజ్ఞతలు తెలిపారు.



కొల్వపల్లి శ్రీకాంత్‌, లింగసముద్రం మండలం

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు :మండల సోషల్‌ మీడియా కన్వీనర్‌గా వరిగొండ గ్రామానికి చెందిన మన్నెం అనిల్‌ గౌడ్‌ నియమితులయ్యారు. ఈ మేరకు అనిల్‌ గౌడ్‌ సోషల్‌ మీడియా మండల కన్వీనర్‌ బాధ్యతలు ఆదివారం చేపట్టారు. తనకు మండల కన్వీనర్‌ బాధ్యతలు అప్పగించిన మంత్రి కాకాణి గోవర్ధన్‌ రెడ్డి, సహకరించిన మండల కన్వీనర్‌ ఉప్పల శంకరయ్య గౌడ్‌ కు అనిల్‌ గౌడ్‌ కత్జతలు తెలిపారు.



మన్నెం అనిల్‌ గౌడ్‌, తోటపల్లి గూడూరు మండలం

యథేచ్ఛగా మట్టి అక్రమ తరలింపు

పట్టించుకోని అధికారులు

ప్రజాశక్తి -పొదలకూరు

అధికార పార్టీ నాయకులు మట్టిని అక్రమంగా తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. మండలంలోని అయ్యగారి పాలెం నాయకులు ఈ మట్టి తరలింపునకు పూనుకున్నారు. ఎటువంటి అనుమతులులేకుండానే పొదల కూరులోని సంగం రోడ్డు సమీపంలోని ఎడమ గట్టు కాలువపై శుక్రవారం రాత్రి భారీగా మట్టి తవ్వి ప్రయివేటు వ్యక్తులకు తరలించారు. పగలు తవ్వితే రైతుల నుంచి వ్యతిరేకత వస్తుందన్న ఆలోచనతో రాత్రి వేళ ట్రాక్టర్లతో గుట్టుచప్పుడు కాకుండా తోడేస్తున్నారు. ఆ మట్టిని సంగంరోడ్డులోని ఓ ప్రభుత్వ ఉద్యోగి ఇంటికి, మరొక ప్రయివేటు వ్యక్తికి సమారు 200 ట్రాక్టర్లు తరలించినట్లు తెలుస్తోంది. నిబంధనలకు విరుద్ధంగా మట్టిని అమ్ముకుని అధికారపార్టీకి చెందిన అయ్యగారిపాలెం మాజీ సర్పంచ్‌లు స్వయంగా జేబులు నింపుకుం టున్నారని ఆరోపిస్తున్నారు. దీనిపై ఇరిగేషన్‌, రెవెన్యూ అధికారులు నిమ్మ కునీరెత్తినట్లు వ్యవహరిస్తుండటంపై పలు విమర్శలు వినిపిస్తున్నాయి.

తనిఖీల ఊసే లేదు..

సాధారణంగా ప్రజల నుంచి ఏదైనా ఫిర్యాదు వస్తే.. అధికారులు వెంటనే స్పందిస్తారు. ఆ ప్రాంతాన్ని పరిశీలించి.. నిజమెంతో తేలుస్తారు. అక్రమమని తేలితే.. సదరు వ్యక్తులపై చర్యలు తీసుకోవడంతో పాటు ప్రభుత్వానికి చెల్లించాల్సిన రుసుమును పెనాల్టీతో కలిపి వసూలు చేస్తారు. మండలంలో పరిస్థితి అందుకు భిన్నంగా ఉంటోంది.ఇంత జరుగుతున్నా సంబంధిత అధికారులు కన్నెత్తి చూడకపోవడంపై విమర్శలు వస్తున్నాయి.



మాట్లాడుతున్న నాయకులు

పిడిఎఫ్‌ అభ్యర్థులను గెలిపించుకుందాం..!

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

శాసనమండలిలో ప్రజల వాణిని వినిపించే పిడిఎఫ్‌ అభ్యర్థులను గెలిపించుకోవాలని ఎంఎల్‌సి ఎన్నికల కమిటీ కన్వీనర్‌ ఎం. మోహన్‌ రావు పిలుపునిచ్చారు. ఆదివారం మండలంలోని నరుకూరు సెంటర్లో జక్కా వెంకయ్య స్మారక సిఐటియు కార్యాలయంలో మండల జనరల్‌ బాడీ సమావేశం జరిగింది. ఆటో కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు మారుబోయిన రాజా, సిఐటీయు మండల అధ్యక్షులు ఎస్‌.కె. మస్తానమ్మల అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా మ్మోహనరావు, సిఐటియు జిల్లా అధ్యక్షులు టివివి ప్రసాద్‌, యూటీఎఫ్‌ జిల్లా కార్యదర్శి జి. దయాకర్‌ హాజరయ్యారు. వారు మాట్లాడుతూ రానున్న శాసనమండలి ఎన్నికల్లో పిడిఎఫ్‌ తరపున పోటీ చేస్తున్న ఉపాధ్యాయ నియోజకవర్గం అభ్యర్థి పి బాబు రెడ్డి, పట్టభద్రుల నియోజకవర్గ అభ్యర్థి మీగడ వెంకటేశ్వర్లు రెడ్డిలను గెలిపించాలని కోరారు. ప్రజా పోరాటాలకు వెన్నుదన్నుగా నిలిచే, శాసనమండలిలో ప్రజల వాణిని వినిపించేది పిడిఎఫ్‌ అభ్యర్థులు మాత్రమేనని వారు స్పష్టం చేశారు. సమావేశంలో ప్రజా సంఘాల నాయకులు వేగూరు వెంకయ్య, కాల్తిరెడ్డి రవణమ్మ, గంధం వెంకటేశ్వర్లు మహేంద్ర, లక్ష్మయ్య అంగన్వాడి వర్కర్స్‌ అండ్‌ హెల్పర్స్‌ అధ్యక్షురాలు అనిత, ఆశా వర్కర్స్‌ యూనియన్‌ అధ్యక్ష కార్యదర్శులు రేణుకమ్మ, మధుసూదనమ్మ, మధ్యాహ్న భోజన కార్మికుల సంఘం నాయకులు సీనమ్మ, రేవతి, రైతు సంఘం మండల నాయకులు వేగూరు శంకరయ్య, భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్ష కార్యదర్శులు నాశన చెన్నయ్య, ఎం. వెంకట శేషయ్య, నరుకూరు సెంటర్‌ ఆటో యూనియన్‌ అధ్యక్షులు నాశిన పరశురామయ్య, పడుగుపాడు రైల్వేగూడ్స్‌ షెడ్‌ ముఠా వర్కర్స్‌ అన్నాబత్తిన శీనయ్య, వెంకటేష్‌, గోపి, వెలిచెర్ల రామచంద్రయ్య, అన్నం శంకరయ్యలు శాసన మండలి ఎన్నికల్లో పిడిఎఫ్‌ అభ్యర్థుల గెలుపునకు కషి చేస్తామని పేర్కొన్నారు. సిఐటియు అనుబంధ సంఘాలు, రైతు, వ్యవసాయ కార్మిక, యువజన, మహిళ, విద్యార్థి సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.



ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి..!

ప్రజాశక్తి -ఉలవపాడు : కందుకూరు నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి ఇంటూరి నాగేశ్వరరావు ఆదేశాలతో మండలంలోని రామాయపట్నంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని శనివారం సాయంత్రం నిర్వహించారు. గ్రామ పార్టీ అధ్యక్షుడు పంతంగి బాలకష్ణ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు ఇంటింటికి తిరుగుతూ ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. స్థానిక నాయకులు యనమల రామారావు, జమ్ము బ్రహ్మయ్య, అవనిగడ్డ కష్ణారావు, అవనిగడ్డ నాంచార్లు, ధన్యాసి కొండబాబు, ధన్యాసి శివరామయ్య, ధన్యాసి మురళి, యనమల మహేశ్వరరావు, అవనిగడ్డ శంకర్‌, బూచి వంశీ, మతకాల మాధవరావు, ఉలవపాడు గ్రామ పార్టీ అధ్యక్షుడు అంచుపోగు వాసు, నెల్లూరు పార్లమెంట్‌ బీసీ సెల్‌ ఉపాధ్యక్షుడు అమ్మనబ్రోలు మాధవ, నియోజ కవర్గ సాంస్కృతిక విభాగం ప్రధాన కార్యదర్శి చింతల సింగయ్య పాల్గొన్నారు.

వెండి బహూకరణ

ప్రజాశక్తి -కందుకూరు :మండలంలోని కోవూరులోని శ్రీ కోదండరామస్వామి ఆలయంలో ఉన్న శ్రీ శ్రీరాములు ఆలయానికి వెండితో చేయబడిన జంధ్యంను బహూ కరించారు. జిల్లెళ్లమూడి వెంకటేశ్వర్లు భార్య అరుణా కుమారి వారి తండ్రి జిల్లెల్లమూడి శ్రీరాములు కీర్తిశేషులు పున్నమ్మ జ్ఞాపకార్థం దేవాలయంలో శ్రీరా ములకు జంధ్యం సమర్పించారు. పూజారులు అవినాష్‌, ఫణి కుమార్‌ కార్యక్ర మం నిర్వహించారు. దేవాదాయ శాఖ ఆఫీసర్‌ రవీంద్ర దాత జిల్లెళ్ళమూడి వెంకటేశ్వర్లును సత్కరించారు. జిల్లెళ్ళమూడి రవికుమార్‌ ఏర్పాట్లును పర్యవేక్షించారు. నాడేండ్ల రమణయ్య, నాదెండ్ల శ్రీనివాసరావు, కోవూరు గోపాలక్రిష్ణమూర్తి ఉన్నారు.

ఆనెమడుగులో అభివృద్ధి శూన్యం : టిడిపి


మాట్లాడుతున్న మాలేపాటి సుబ్బానాయుడు

ప్రజాశక్తి-కావలి
వైసిపి ప్రభుత్వ హయాంలో ఆనెమడుగు పంచాయతీ అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్నదని టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి మాలేపాటి సుబ్బానాయుడు పేర్కొన్నారు. కావలి రూరల్ మండలం ఆనెమడుగు పంచాయతీలో ఆదివారం సుబ్బానాయుడు ఆధ్వర్యంలో "ఇదేమి ఖర్మ రాష్ట్రానికి" కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమాన్ని 23వ రోజు నిర్వహించారు. టిడిపి నాయకులు, కార్యకర్తలు ఇంటింటికి తిరిగి "ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి" కరపత్రాలు, క్యాలెండర్లు పంచి పెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబునాయుడు ప్రభుత్వ హయాంలో అమలైన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు, ప్రస్తుత జగన్మోహన్‌రెడ్డి పరిపాలనలో అన్ని వర్గాల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు. గ్రామాల్లో సిమెంట్ రోడ్ల నిర్మాణానికి తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో వేలకోట్ల రూపాయలతో నిర్మాణం చేపట్టారని గుర్తుచేశారు. వైసిపి ప్రభుత్వం ఏర్పాటు అయ్యాక ఒక్కరోడ్డు కూడా బాగు చేయలేదని విమర్శించారు. అన్ని వర్గాలను దృష్టిలో ఉంచుకొని చంద్రబాబు నాయుడు పథకాలను ప్రవేశ పెడితే, జగన్మోహన్ రెడ్డి కొద్ది మందికే సంక్షేమ ఫలాలు అందిస్తూ 90శాతం మంది ప్రజలను మోసం చేస్తున్నారని విమర్శించారు. వైసిపి పాలనలో నిత్యావసర వస్తువుల ధరలు, చార్జీలు, పన్నులు ఎలా పెరిగాయో ప్రజలు గమనించాలని కోరారు. జగన్‌కు మరో ఛాన్స్ ఇస్తే రాష్ట్రం సర్వనాశనం అయిపోవడం ఖాయమని, ఈసారి ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని ఆదరించి రాష్ట్ర అభివృద్ధికి తోడ్పడాలని సూచించారు. అనంతరం "సైకో పోవాలి - సైకిల్ రావాలి" అంటూ పార్టీ నాయకులు, కార్యకర్తలు నినాదాలు చేశారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు గుత్తికొండ కిషోర్‌బాబు, బాబి రవియాదవ్, రూరల్ నాయకులు పాల్గొన్నారు.

ఇసుక మాఫియాకు అడ్డాగా కోవూరు



ప్రజాశక్తి-కొడవలూరు : కోవూరు నియోజకవర్గాన్ని ఇసుక, గ్రావెల్ మాఫియా అడ్డాగా ఎంఎల్‌ఎ నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి మారుస్తున్నారని మాజీ ఎంఎల్‌ఎ పోలంరెడ్డి శ్రీనివాసులురెడ్డి విమర్శించారు. ఆదివారం మండలంలోని నార్త్ రాజుపాలెం పిఎసిఆర్ కళ్యాణ మండపంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎంఎల్‌ఎ పోలంరెడ్డి శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ కోవూరు నియోజకవర్గంలో ఇప్పటికే ఇసుక, గ్రావెల్ మాఫియా అడ్డాగా మారిపోతుంటే జిల్లా కలెక్టర్ కోవూరు నియోజకవర్గంలో ఇసుక రీచ్‌లు కొన్ని పర్మిషన్ ఇవ్వడాన్ని ఎద్దేవా చేశారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ప్రజల్లో అసంతృప్తి కలిగిస్తుందని, కార్యక్రమం అధ్వాన్నంగా తయారయిందని, గడప గడప కార్యక్రమంలో సమస్యలపై ఎంఎల్‌ఎను ప్రజలకు అడిగితే రావాల్సిన ప్రభుత్వం నుంచి పథకాలను ఆపేయమని అధికారులకు చెప్పడంతో ప్రజల్లో అసంతృప్తి కలుగుతుందని తెలిపారు. మద్యం షాపులో ఎంఎల్‌ఎకి భాగస్వామ్యం లేదా అని ప్రశ్నించారు. మొట్టమొదటిసారిగా నియోజకవర్గంలో ఎంఎల్‌ఎ ప్రసన్న నాయకత్వంలో గంజాయి తీసుకువచ్చారన్నారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు కోటంరెడ్డి అమరేంద్ర రెడ్డి, ఎంపిటిసి గరికపాటి రామచంద్ర, కరకటి మల్లికార్జున, చెక్క మదన్మోహన్ చెముకుల చైతన్య కృష్ణ, బుజ్జి రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

గ్రిగ్ పోటీలు ప్రారంభం




ప్రజాశక్తి-ఇందుకూరుపేట : మండలంలోని నరసాపురం ఎంవిఆర్‌ఆర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదివారం నల్లపరెడ్డి సేవాట్రస్టు సహకారంతో స్థానిక నేత దువ్వూరు కళ్యాణ్ కుమార్ రెడ్డి తోడ్పాటుతో ఇందుకూరుపేట బాలికల ఉన్నత పాఠశాల సౌజన్యంతో 98వ గ్రిగ్ పోటీలు ఘనంగా ప్రారంభించారు. తొలుత కోపరేటివ్ సొసైటీ చైర్మన్ మావులూరు శ్రీనివాసులరెడ్డి కోవూరు, సిఐ రామకృష్ణారెడ్డి, దువ్వూరు కళ్యాణ్ రెడ్డి సంయుక్తంగా జాతీయ పతాక ఆవిష్కరణ, టోర్నమెంట్ పతాకావిష్కరణ జరిపి క్రీడాజ్యోతి ద్వారా క్రీడలను ప్రారంభించారు. అనంతరం విశిష్ట అతిథులు విద్యార్థులు నిర్వహించిన పెరేడును తిలకించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో కళ్యాణ్‌రెడ్డి మాట్లాడుతూ క్రీడాకారులు ఉన్నత ఆశయంతో పాఠశాల జిల్లా, రాష్ట్ర, జాతీయ ప్రపంచ స్థాయికి చేరాలన్న సంకల్పం ఉండాలన్నారు. క్రీడాకారులను, నిర్వాహకులను అభినందించారు. స్పోర్ట్స్ కమిటీ నిర్వాహకులు మాట్లాడుతూ కోవూరు జోన్ పరిధిలో ఐదు మండలాల ద్వారా 37 టీములు 1500 మంది క్రీడాకారులతో మూడు రోజులు వివిధ విభాగాలలో క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు, వ్యాయామ ఉపాధ్యాయులు పల్లవి, ముజీర్ తెలిపారు. కార్యక్రమంలో మండల కోపరేటివ్ బ్యాంక్ చైర్మన్ మావులూరు శ్రీనివాసులరెడ్డి, జెడ్‌పి వైస్‌చైర్మన్ శ్రీహరికోట జయలక్ష్మి, వైసిపి నాయకులు ఉడతా వెంకటశేషయ్య, గూడూరు ప్రభాకర్‌రెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు నాగేశ్వరరావు, ఝాన్సీలతా, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఇళ్ల మధ్య బార్ అనుమతి సరికాదు

ప్రజాశక్తి - కావలి : ఇళ్ల మధ్య బార్ అండ్ రెస్టారెంట్‌కు అనుమతి ఇచ్చిన వైసిపి ప్రభుత్వాన్ని ఓడించాలని సీనియర్ జనసేన నాయకులు తోట వెంకట శేషయ్య ప్రజలకు విజ్ఞప్తి చేశారు. స్థానిక జనసేన పార్టీ కార్యాలయంలో ఆదివారం ఆ పార్టీ నాయకుడు సిద్ధు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ విలువలతో కూడిన కావలి పట్టణంలో అనైతిక విలువలతో వైసిపి నాయకులు దోపిడీ రాజ్యం ఏలుతున్నారని విమర్శించారు. చివరకు ప్రజల జీవితాల మనుగడలకు కూడా భంగం కలిగిస్తున్నారని పేర్కొన్నారు. పట్టణంలోని 30వ వార్డులోని బంగ్లావీధి, రాజావీధి, ప్రశాంతమైన వాతావరణానికి పెట్టింది పేరు అన్నారు. వైద్యశాలలకు, పాఠశాలలకు నిలయం అన్నారు. కూతవేటు దూరంలో మున్సిఫ్‌కోర్టు, సబ్‌కోర్టు కల్యాణమండపాలు, బ్యాంకులకు ప్రజల రాకపోకలు అనుదినం సాగిస్తున్నారని తెలిపారు. అలాంటి గౌరవ ప్రతిష్ఠతలకు కలిగిన వీధిలో ఇళ్ల మధ్యన బార్ అండ్ రెస్టారెంట్‌ను పెట్టేందుకు అనుమతినిచ్చిన వైసిపి నాయకులను, మున్సిపల్ కమిషనర్‌లను ప్రజలు ఛీకొడుతున్నారని తెలిపారు. అనంతరం జనసేన జిల్లా అధ్యక్షులు తోట వెంకటశేషయ్య మాట్లాడుతూ ప్రజాభిప్రాయాన్ని తీసుకోకుండా ఎన్.ఒ.సి. ఇచ్చిన మున్సిపల్ కమిషనర్ చర్యలను విజిలెన్స్ వారితో విచారించి, తగు చర్యలు తీసుకుకొని, నివాసాల మధ్య బార్ అండ్ రెస్టారెంట్‌ను తొలగింపజేయాలని కలెక్టరుకు విజ్ఞప్తి చేస్తుందన్నారు.

ఉచిత మెగా వైద్యశిబిరం


వైద్యులను సన్మానిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-బిట్రగుంట : మండలంలోని బిట్రగుంట వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అధ్యక్షుడు నూకసాని శ్రీనివాసులు యాదవ్ అధ్యక్షతన నెల్లూరు మెడికేర్ హాస్పటల్ సహకారంతో బిట్రగుంట రైల్వే గ్రౌండ్‌లో ఆదివారం బిట్రగుంట వాకర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. శిబిరంలో ఉచితంగా బిపి, షుగర్, ఈసీజీ పరీక్షలను మోకాళ్ల నొప్పులు, కీళ్ల నొప్పులు, గ్యాస్ట్రిక్ ట్రబుల్ సమస్యలు, కిడ్నీ సమస్యలతో బాధపడేవారికి ఉచితంగా పరీక్షలను నిర్వహించి సుమారు 100 మందికి మందులను అందజేశారు. బోగోల్ సెంటర్‌లోని జైహింద్ మెడికల్ షాప్ వారి సహకారంతో మందులను ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు నూకసాని శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రతిరోజు వ్యాయామం తప్పనిసరిగా అరగంట చేయడం వలన శరీరంలో శక్తి పెరిగి మంచి ఆరోగ్యం లభిస్తుందని, చిన్నతనం నుండి వ్యాయామం చేయడం వల్ల ఏ వ్యాధులు దరిచేరవన్నారు. కార్యక్రమంలో గౌరవ అధక్షుడు కుందుర్తి శ్రీనివాసులు, ఉపాధ్యక్షులు రమణయ్య, సెక్రటరీ రైల్వే డ్రైవర్ పిల్లి జీవన్ కుమార్, జాయింట్ సెక్రటరీ శ్యాంసుందర్, వాకర్ అసోసియేషన్ సభ్యులు ఎల్ఐసి ఏజెంట్ సత్యనారాయణ చార్యులు, వాకర్స్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

నైతికతలతోనే మానవత్వం

ప్రజాశక్తి-ఉదయగిరి : మనిషి విశిష్టత మానవత్వం నైతికతలతోనే సాధ్యమని నెల్లూరు జిల్లా అధ్యక్షులు షేక్ ఇస్మాయిల్ తెలియజేశారు. ఆదివారం స్థానిక నాగులబావి సెంటర్ మదర్ సాలో జరిగే సమావేశాలకు ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రముఖ సామాజిక ఆధ్యాత్మిక సంస్థ జమాతే ఇస్లామి హింద్ రాష్ట్ర వ్యాప్తంగా మానవత నైతికత' అనే నినాదంతో జాగరణ ఉద్యమాన్ని ఈ నెల 11 నుండి 20 వరకు చేపడుతున్నట్లు తెలిపారు. నేడు మనిషి వైజ్ఞానిక అభివృద్ధిలో దూసుకుపోతున్న మానవతా విలువలు నానటికి దిగజారుతున్నాయన్నారు. కార్యక్రమంలో స్థానిక అధ్యక్షులు షేక్ నస్రుల్లా, కార్యక్రమ నిర్వాహకులు షేక్ మసూద్, షేక్ సిద్దిక్, షేక్ షబ్బీర్, షేక్ వహీద్, షేక్ ఇర్ఫాన్, ఐడియల్ యూత్ మూవ్‌మెంట్ రాష్ట్ర కార్యదర్శి ఇందాదుల్లా, తదితరులు పాల్గొన్నారు.



ప్రజాశక్తి-కావలి : "మానవత నైతికత" ఉద్యమంలో భాగంగా ఆదివారం కావలిలో ప్రముఖులు, సామాజికనేత రిటైర్డ్ హెచ్‌ఎం సి.శారద, బిఎస్‌ఎన్ఎల్ రిటైర్డ్ డిఇ ఆర్.కోటిరెడ్డిలను కలిసి ఉద్యమ పరిచయం చేసుకున్నారు. ఇందులో జమాత్ ఇస్లామి హింద్, కావలి శాఖ సభ్యులు పాల్గొన్నారు.

పిడిఎఫ్ అభ్యర్థుల గెలుపునకు ప్రచారం


అనంతసాగరంలో...


నెల్లూరులో...

ప్రజాశక్తి అనంతసాగరం
త్వరలో జరగబోవు ఎంఎల్‌సి ఎన్నికల్లో పిడిఎఫ్ తరుపున పోటీ చేస్తున్న అభ్యర్థులను గెలిపించాలని యుటిఎఫ్, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మండలంలోని పట్టభద్రులను కలిసి ఓట్లను అడిగారు. ఎంఎల్‌సి ఎన్నికల కన్వీనర్ ఎన్‌డి వల్లిఅహ్మద్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిత్యం శాసనమండలిలో ప్రశ్నిస్తాలను నిలదీసి అడుగుతున్న ఎంఎల్‌సిలను మాత్రమేనని మేధావుల సభకు మేధావులను పంపించాలని, కనుక పట్టభద్రుల అభ్యర్థి మీగడ వెంకటేశ్వర్లు రెడ్డి, ఉపాధ్యాయ అభ్యర్థి పొక్కిరెడ్డి బాబురెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో జెవివి నాయకులు వేము పెంచలయ్య, గాడి సుధాకర్, సిఐటియు అనంతసాగరం మండల కార్యదర్శి అన్వర్ బాషా, యుటిఎఫ్ మండల కార్యదర్శి సాదిక్, రహంతుల్లా, ఎస్‌కె.అబ్దుల్‌కరీం తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-నెల్లూరు : నిరంతరం ప్రజల, ఉద్యోగుల సమస్యలపై పోరాడే నాయకులు పిడిఎఫ్ అభ్యర్థులు గ్రాడ్యుయేట్ అభ్యర్థి మీగడ.వెంకటేశ్వర్లురెడ్డి, టీచర్స్ అభ్యర్థి పొక్కిరెడ్డి.బాబురెడ్డిలకు మొదటి ప్రాధాన్యత ఓటును వేసి గెలిపించాలని కోరుతూ 11వ డివిజన్ పలు ప్రాంతాల్లో ప్రచార నిర్వహించారు. కార్యక్రమంలో ఎంఎల్‌సి ఎన్నికల కమిటీ కన్వీనర్ ఎం.మోహన్ రావు, సిఐటియు, ప్రజాసంఘాల నాయకులు పి.నర్సింహనారాయణ, రమాదేవి, టి.నారాయణ, శివకుమార్, అవుల.పెంచలయ్య, పి.రవి, కత్తి.చిన్న, పి.సుందర్ ప్రవీణ్, మస్తాన్, తదితరులు పాల్గొన్నారు.

ఎంఎల్‌ఎ మేకపాటిని కలిసిన నాయకులు



ప్రజాశక్తి-ఉదయగిరి : ఎంఎల్‌ఎ మేకపాటి చంద్రశేఖర్ రెడ్డిని ఆదివారం వైసిపి ఎస్‌సి నాయకులు కన్వీనర్ పెంచలయ్య, ఆర్ సుందర్ బాబు కలిశారు. ఆదివారం మర్రిపాడులోని ఎంఎల్‌ఎ అతిథి భవనంలో వైసిపి నాయకులు కలిసి వారి ఆరోగ్య విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల ఎంఎల్‌ఎ మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి అస్వస్థత గురై చెన్నై అపోలో హాస్పిటల్‌లో చికిత్స పొంది, డిశ్చార్జ్ అయ్యి స్వగ్రామం మర్రిపాడుకు వచ్చిన సందర్భంగా ఎంఎల్‌ఎను కలిసి నట్లు తెలిపారు. ఆయన ఆరోగ్యం మెరుగు పడిందని త్వరలోనే నియోజకవర్గ ప్రజలకు అందుబాటు లోకి వస్తారని విషయాన్ని ప్రజలు తెలుసుకోవాల న్నారు. కార్యక్ర మంలో వైసిపి నాయకులు కె.సురేష్, బిసి నాయకులు యు.రమణయ్య పాల్గొన్నారు.

నిత్య పెళ్లి కొడుకు 'హఫీజ్ పాషా'..!

- ఎఎస్‌పేట పీఠాధిపతి రాసలీలలు
- హైదరాబాద్‌లో కేసు నమోదు

ప్రజాశక్తి -నెల్లూరుప్రతినిధి
మహిళల ఆర్థిక పరిస్థితి అనారోగ్యం, అమాయకత్వాన్ని ఆసరా చేసుకొని ఓ ప్రబుద్ధుడు ఏకంగా 7 పెళ్ళిళ్ళు చేసుకున్నారు. ఎనిమిదో పెళ్లికి సిద్ధపడుతున్న సమయంలో యువతి తల్లిదండ్రులు అప్రమత్తం కావడంతో అసలు విషయం బయటకొచ్చింది. జిల్లాలోని ఎఎస్‌పేట మండలంలో ప్రసిద్ధ హజరత్ బాబా నాయబ్ రసూల్ దర్గా పీఠాధిపతి హఫీజ్ పాషా (బాబా) ఎన్నో సంవత్సరాల నుంచి ఇక్కడ పేరు పొందిన బాబాగా కొనసాగుతున్నారు. ఇక్కడకు వచ్చే మహిళల పరిస్థితిని గమనించడం, వలపన్నడం, మాయమాటలు చెప్పి తన బుట్టలో వేసుకోవడం చేస్తున్నారు. చెన్నైకి చెందిన ఓ మహిళను వివాహం చేసుకొని వదిలేశారు. ఆమె ఎఎస్‌పేట పోలీసు స్టేషన్‌లో కేసు పెట్టారు. మరో మహిళ మరియమ్మ వద్ద సుమారు రూ 50 లక్షల వసూలు చేశారు. ఆమె ఆదే పోలీసు స్టేషన్‌లో కేసు పెట్టారు. డబ్బులు అడిగితే ఆమె ఇంట్లో గంజాయి పెట్టి అక్రమ కేసు పెట్టించినట్లు సమాచారం. ప్రస్తుతం ఈ కేసు నడుస్తోంది. రాష్ట్రంలోనే ఈ దర్గాకు అత్యంత ప్రత్యేకత ఉంది. ఇతర రాష్ట్రాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు ఇక్కడకు వస్తారు. ఈ దర్గాకు వచ్చిపోయే మహిళలతో పరిచయాలు ఏర్పాటు చేసుకొని తన వలలో వేసుకునేవారు. డబ్బులు తీసుకొని, పెళ్లి చేసుకొని ఏదో ఒక కారణంతో వదిలించుకునే వారని ఇక్కడ ప్రజలు చెబుతున్నారు. ఇటీవల తన పీఠాధిపతి పదవిని తన కుమారుడికి అప్పగించి ఇతర ప్రాంతాలకు వెళ్తున్నారు. ఇదే క్రమంలో హైదరాబాద్‌కు చెందిన 18 ఏళ్ల యువతికి మాయమాటలు చెప్పారు. తన ఆరోగ్యం బాగా లేకపోవడంతో దెయ్యం పట్టిందని పెళ్లిస్తానని నమ్మబలికారు. ఆ అమ్మాయి ఎక్కువ కాలం జీవించలేదని, తాను పెళ్లిచేసుకొని బతికిస్తానని చెప్పినట్లు తెలిసింది. బంధువులు ఈనెల 11న హైదరాబాద్‌లోని టోలీచౌకి ఓ ఫంక్షన్ హాల్లో పెళ్లికి ఏర్పాట్లు చేసుకున్నారు. చివరి క్షణంలో హఫీజ్ పాషా (బాబా)పాలేరు. అనుమానం వచ్చి అమ్మాయి బంధువులు ఆరా తీశారు. అప్పటికే 7 పెళ్లిళ్లు చేసుకున్నారని, అమ్మాయిలను మోసం చేయడమే ఆతని పని అని తెలుసుకున్న బంధువులు హైదరాబాద్‌లోని లంగర్ హౌస్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి సిఐ శ్రీనివాసరావు దర్యాప్తు చేస్తున్నారు. పోలీసుల ప్రాథమిక విచారణలో అనేక విషయాలు బయటకు వస్తున్నాయి. బాబా ప్రస్తుతం పరారీలో ఉన్నారు. కడపకు చెందిన డిప్యూటీ సిఎం అంజద్‌బాషాకు హఫీజ్ పాషా (బాబా) అత్యంత సన్నిహితుడుగా తెలుస్తోంది. ఈ విషయంపై జిల్లా పోలీసులు కూడా ఆరా తీస్తున్నారు.

బిఎస్‌ఆర్ విగ్రహ ఏర్పాటుకు శంకుస్థాపన


శంకుస్థాపన చేస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్
ఆత్మకూరు ప్రాంతంలో 50 సంవత్సరాలుగా వైద్య సేవలు అందించి ప్రజా వైద్యులుగా పేరుగాంచి మూడు పర్యాయాలు శాసనసభ్యులుగా, స్టేట్‌ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్‌గా సేవలందించి, ఆత్మకూరు పెద్దాయనగా పేరుగాంచి అందరికీ సుపరిచితులైన డాక్టర్ బొమ్మిరెడ్డి సుందర రామిరెడ్డి కాంస్య విగ్రహ ఏర్పాటుకు బిఎస్‌ఆర్ సెంటర్‌లో ఆదివారం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమాన్ని బొమ్మిరెడ్డి కుటుంబ సభ్యులు, అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు, ప్రజా సంఘాల నాయకులు, గ్రామ పెద్దలు, డాక్టర్లు, లాయర్లు, బి.ఎస్.ఆర్. అభిమానులు నడుమ ఎంతో కోలాహలంగా జరుపుకోవడం చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ పేరుపేరునా మాజీ శాసన మండలి సభ్యులు, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ బొమ్మిరెడ్డి రాఘవేంద్రరెడ్డి ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో అన్ని పార్టీల నాయకులు, అభిమానులు, డాక్టర్లు, లాయర్లు పాల్గొన్నారు.

రూ.20వేలు అందజేత


నగదు అందజేస్తున్న ఎంఇఒ మస్తాన్‌వలీ

ప్రజాశక్తి-ఉదయగిరి
10వ తరగతి విద్యార్థుల స్టడీ అవర్స్‌లో అల్పాహారం అందజేయడానికి మద్దినేని చారిటబుల్ ట్రస్ట్ అడవి పేరంటాలమ్మ దేవస్థాన కమిటీ రూ.20 వేల నగదు అందజేశారు. ఆదివారం మండల పరిధిలోని గడ్డంవారిపల్లి జిల్లా ఉన్నత పాఠశాలలో మనబడి నాడు-నేడు రెండోదశలో జరుగుతున్న అదనపు తరగతుల నిర్మాణాన్ని మండల విద్యాశాఖ అధికారి షేక్ మస్తాన్ వలీ పరిశీలించారు. ఈ సందర్భంలో భాగంగా సర్పంచ్ ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయుల కోరిక మేరకు 10వ తరగతి విద్యార్థులు పురోగమి కాల నిర్ణయ పట్టిక ప్రకారం సాయంత్రం స్టడీలో అల్పాహారం అందించడానికి మద్దినేని చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మద్దినేని అశోక్‌బాబు ట్రస్ట్ డైరెక్టర్ మద్దినేని అరవింద్ బాబు రూ.15వేలు, అడవి పేరంటాల అమ్మ సేవా ట్రస్ట్ చైర్మన్ కల్లూరి తిరుపతయ్య రూ.5వేలను అందజేస్తున్న నగదును ఎంఇఒ షేక్ మస్తాన్‌వలీ చేతుల మీదుగా ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయు లకు అందజేశారు. కార్యక్రమంలో పంచాయతీ సర్పంచ్ నెల్లూరి వెంకటస్వామి నాయుడు, మద్దినేని చారిటబుల్ ట్రస్ట్ కార్యనిర్వాహకులు దారపునేని నాగేశ్వరరావు, సభ్యులు కె.రవి కుమార్, ప్రధానోపాధ్యాయులు ఎన్.శీనయ్య ఉపాధ్యాయులు సర్దార్ పాల్గొన్నారు.

విమాన సౌకర్యంపై ముస్లిములు హర్షం



ప్రజాశక్తి-ఉదయగిరి
ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి హజ్ యాత్రకు ముస్లిములు ఇబ్బందులకు గురికాకుండా విమాన సౌకర్యం కల్పించిన నియోజకవర్గ ముస్లిములు హర్షం వ్యక్తం చేస్తున్నారని జిల్లా వక్ఫ్‌బోర్డ్ డైరెక్టర్ గడియాల్చి ఎస్దాని, ఉప సర్పంచ్ ముర్తుజా హస్సన్ తెలిపారు. ఆదివారం వారు మాట్లాడుతూ హజ్ యాత్ర విజయవాడ నుండి ఆంధ్రప్రదేశ్‌కు ముస్లిం ప్రజలకు విమాన సర్వీసు సదుపాయం కల్పించిన ముఖ్యమంత్రికి నియోజవర్గ ముస్లింల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. ఆంధ్రప్రదేశ్ ముస్లిములు ఎన్నో వ్యయప్రయాసలతో హైదరాబాద్, చెన్నై, బెంగుళూరు హజ్‌యాత్రకు వెళుతున్న తరుణంలో కొందరికే అవకాశం ఉండేవని, ఆయా రాష్ట్రాలలో నివాసమున్న ప్రజా ముస్లిములకు మొదటి ప్రాధాన్యత ఇచ్చేవారని, విజయవాడ యాత్రకు వెళ్లడానికి అవకాశం కల్పించడం వల్ల ఆంధ్రప్రదేశ్ ముస్లిములకు చాలా మేలు జరిగేదని వారు తెలిపారు. హాజ్ కమిటీ చైర్మన్, వక్ఫ్‌బోర్డ్ చైర్మన్ ఖాదర్‌బాషా, శాసనసభ్యులు మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రి దృష్టికి తీసుపోయి ఈ సమస్యను తీర్చినందుకు వారికి ప్రత్యేక ధన్యవారాలు తెలిపారు.

వ్య.కా.సం. జెండా ఆవిష్కరణ


జెండా ఆవిష్కరిస్తున్న వ్యకాసం నాయకులు

ప్రజాశక్తి-జలదంకి
అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం ఆలిండియా మహాసభలో పశ్చిమ బెంగాల్ హౌరాలో జరుగుతున్న సందర్భంలో కావలి రూరల్, జలదంకి మండలాలలో వ్యవసాయ కార్మిక సంఘం జెండాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జలదంకి మండలం, జమ్మలపాలెంలో మండల వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షులు పులుసు కోటేశ్వరమ్మ అరుణ పతాకాన్ని ఎగరవేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు తాళ్లూరు మాల్యాద్రి మాట్లాడుతూ పుచ్చలపల్లి సుందరయ్య స్థాపించిన ఈ సంఘం దేశం నలుమూలల వ్యాపించిందని భూ ఉద్యమాలు 'భూమి పోరాటాలు' ఉపాధి చట్టం ప్రతిష్టంగా అమలు చేయాలని 'సంక్షేమ కార్యక్రమాలు జరపాలని' వీటిని అమలు జరిపించుకునేందుకు అవసరమైన పోరాటాలలో ఈ మహాసభలో రూపకల్పన చేస్తారని ఆయన తెలియజేశారు. అదే సందర్భంగా దళితులపై దాడులు హెచ్చుమీరాయని వాటిని అరికట్టేందుకు మనువాద పార్టీ అయినా బిజెపి ఏ చర్యలు తీసుకోకపోగా మరింతగా దళితులను అట్టడుగు ప్రజలను అణచివేస్తుందని డివైఎఫ్ఐ నాయకులు అడపాల సురేష్ ఆందోళన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మర్రి మధు 'కావలి శ్రీనివాసులు' శెట్టిపల్లి అయ్యన్న తదితరులు పాల్గొన్నారు. ఆ సందర్భంలోనే జలదంకిలో సురేష్ సెక్యూరిటీ భవనంపై మారుబోయిన కొండమ్మ సంఘ పతాకాన్ని ఎగరవేశారు. కార్యక్రమంలో బత్తల నరసింహ 'కుట్టు బోయిన శ్రీనివాసులు 'షేక్ ఖాజాబీ' కె.హరి తదితరులు పాల్గొన్నారు. కావలి తుమ్మలపెంట మలుపు రోడ్డు వద్ద కావలి మండల అధ్యక్షులు పెముల సీతారామయ్య జెండాను ఎగరవేశారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు టి.మాల్యాద్రి, కె.వి.పి.ఎస్ జిల్లా కమిటీ సభ్యులు కె జాను, అశోక్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు. తదుపరి కావలి మండలం ఆర్‌సిపాలెంలో వ్యవసాయ కార్మిక సంఘం జెండాను పి.సీతారామయ్య ఆధ్వర్యంలో జెండాను ఎగరవేశారు.

టైం స్కేల్‌ను కేటాయించాలి


మాట్లాడుతున్న గోడ్లవీటి వెంకటేశ్వర్లు

ప్రజాశక్తి-సీతారామపురం
కెజిబివిలలో పని చేస్తున్న ఒప్పంద సిబ్బందికి మినిమం టైం స్కేల్‌ను కేటాయించాలని యుటిఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి గొడ్లవీటి వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కస్తూర్బా పాఠశాలలో పని చేస్తున్న ఒప్పంద సిబ్బందికి సమాన పనికి సమాన వేతనం ఇస్తానని గత మేనిఫెస్టోలో ప్రభుత్వం పొందుపరిచిందని అయితే ప్రభుత్వం ఏర్పడి మూడు సంవత్సరాలు దాటిన ఇప్పటికీ ఆచరణలో లేకపోవడం విడ్డూరమన్నారు. రెగ్యులర్ ఉపాధ్యాయులతో సమానంగా గెస్ట్‌ఫ్యాకల్టీ విధులు నిర్వహిస్తున్నప్పటికీ వారి కష్టాన్ని ప్రభుత్వం గుర్తించకపోవడం బాధాకరమని కనీసం పనికి తగ్గ వేతనం ఇవ్వకుండా సిబ్బందిని ఇబ్బందులకు గురి చేయడం సమంజసం కాదన్నారు. కేవలం 23 శాతం పెంచుతున్నట్లు మంత్రివర్గం ప్రకటించడాన్ని ఖండిస్తున్నామన్నారు. దేశంలోనూ, రాష్ట్రంలోనూ నిత్యావసర వస్తువుల ధరలు 100 శాతం పైగా పెరిగాయే తప్ప ఒప్పంద ఉద్యోగులకు జీతాలు మాత్రం పెరగలేదన్నారు. 23 శాతం జీతాలు పెంచి ప్రభుత్వం గొప్పగా పెంచినట్లు ప్రకటించుకోవడం సరి కాదన్నారు. కస్తూర్బా గాంధీ విద్యాలయాల్లో పనిచేసే సిఆర్‌టిల చేత అతి తక్కువ వేతనంతో వెట్టిచాకిరి చేయిస్తు న్నారని, సరైన పనివేలలు ప్రకటించ కుండా ఉదయం 6 నుంచి రాత్రి 9 గంటల వరకు పని చేయిస్తూ అరకొర జీతాలు పెంచడం వారికి న్యా యం చేసినట్లు కాదని హితవు పలికారు. కెజిబివి పాఠశాలలో రెగ్యులర్ పోస్టులు కేటాయించి రెగ్యులర్ టైం స్కేల్ ఇవ్వాలని, అప్పటి వరకు మినిమం టైంస్కేల్ ప్రకటించాలని డిమాండ్ చేశారు. రాత్రి వేళల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయినికి ప్రత్యేక గది కేటయించాలని, విద్యార్థినుల సంక్షే మం కోసం ప్రత్యేకంగా వార్డెన్‌ను నియమించి రాత్రి బస బాధ్యతలు నుండి సిఆర్‌టిలను తప్పించాలన్నారు. సిఆర్‌టిలకు నిర్థిష్ట పని వేళలు ప్రకటించాలన్నారు.

కోడిపందేల స్థావరాలపై దాడులు

ప్రజాశక్తి-సీతారామపురం : మండలంలో కోడిపందేలు నిర్వహిస్తున్న స్థావరంపై ఎస్ఐ కె.కిషోర్ బాబు ఆధ్వర్యంలో పోలీసులు దాడులు నిర్వహించారు. ఎస్ కె.కిషోర్ బాబు తెలిపిన వివరాల మేరకు.. మండలంలోని పబ్బులేటిపల్లి గ్రామ అటవీ ప్రాంతంలో కోడిపందెం నిర్వహిస్తున్నట్లు సమాచారం రావడంతో తమ సిబ్బందితో స్థావరంపై దాడి చేయగా ముగ్గురు పందెం రాయుళ్లను అదుపులోకి తీసుకొని వారి వద్ద ఉన్న మూడు కోళ్లు, నాలుగు బైకులు, రూ.1530 నగదును స్వాధీనం చేసుకున్నా మన్నారు. వీరిపై కేసు నమోదు చేస్తామన్నారు.

ఏడుగురు నిందితులు అరెస్ట్

ప్రజాశక్తి-ఆత్మకూర్ అర్బన్ : మండలంలోని బోయల చిరివెళ్ల గ్రామంలో కోడిపందేల స్థావరాల పై ఆదివారం ఎస్ఐ శివశంకరరావు వారి సిబ్బంది తో కలిసి మెరుపు దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో ఏడుగురు నిందితులను అదుపులోకి తీసు కున్నారు. వారి దగ్గరి నుంచి మూడు కోళ్లు, రూ. 1200నగదును స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

కావలిలో 'శంఖారావం' ప్రభావం

- ఇరుపార్టీలలో అలజడి - ముఖ్య నేతలపై ఆరా


'శంఖారావం' నిర్వహిస్తున్న మాజీ ఎంఎల్ఎ కాటంరెడ్డి (ఫైల్)

ప్రజాశక్తి-అల్లూరు
కావలి నియోజకవర్గంలో అల్లూరు మాజీ శాసనసభ్యులు కాటంరెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి నిర్వహిస్తున్న శంఖారావం తీవ్రస్థాయిలో కాక రేపు తుందంటూ ప్రజలు ఆసక్తిగా చర్చించుకుంటున్నారు. సాహసోపేత నిర్ణయాలు తీసుకోవడంలో ఆయనకు ఎవరూ సాటిరారని నియోజకవర్గంలో ప్రధాన చర్చాంశంగా మారింది. మొదటి నుండి కాంగ్రెస్ భావాలను పుణికి పుచ్చుకున్న ఆయన సీనియర్లకు అత్యంత ప్రాధాన్యతనిస్తారని కార్యకర్తలు అంటున్నారు. వారికోసం అధిష్టాన పెద్దలను ఎదిరించి అన్నివిధాల సహకరిస్తారని కార్యకర్తలు వివరించారు. గతంలో ఆయన వైసిపికి వెన్నుదన్నుగా ఉన్నా వర్గపోరుతో కొంత పేచీ రావడంతో సొంత అనుచరులైన అనంతరాజు బాలకృష్ణంరాజు, ఎరటపల్లి శేఖర్‌రెడ్డి, పప్పు సుధాకర్, ఊటు అశోక్ కుమార్ రెడ్డిలపై వైసిపి అధిష్టానం సస్పెన్షన్ వేటును వేసినట్లు కార్యకర్తలు గుర్తు చేస్తున్నారు. జగన్మోహన్ రెడ్డి పాదయాత్రలో భాగంగా దగదర్తి మండలం బోడిగుడిపాడుకి విచ్చేయగా కాటంరెడ్డి కార్యకర్తలపై సస్పెన్షన్ ఎత్తివేస్తేనే ఆ కార్యక్రమానికి వెళ్తానని భీష్మించుకుని కూర్చున్నారు. మొండి పట్టుదలతో నమ్ముకున్న కార్యకర్తల కోసం వైసిపి అధిష్టానాన్ని ధిక్కరించారని అలాంటి విలువలు కలిగిన గొప్ప వ్యక్త అని కార్యకర్తలు కొనియాడుతున్నారు. అధికారాన్ని అడ్డం పెట్టుకొని అడ్డగోలుగా దోచుకుంటున్న ప్రస్తుత సమాజంలో ఉన్నదంతా దానం చేస్తూ ప్రజల శ్రేయస్సు కోసం పాటుపడే మహోన్నత వ్యక్తి అని పలువురు ప్రశంసిస్తున్నారు. సుదీర్ఘకాలం కాంగ్రెస్ పార్టీలో కొనసాగిన ఆయన కొందరి నయవంచకుల మాటవిని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ, తెలుగుదేశం పార్టీలో చేరి తీవ్రంగా నష్టపోయారంటూ కార్యకర్తలు వాపోతున్నారు. శాసనసభ ఎన్నికలకు ఏడాదిన్నర ఉన్నప్పటికీ ఇండిపెండెంట్ అభ్యర్థిగా రంగంలోకి దిగి 'విష్ణు శంఖారావం' పేరిట విస్తృత ప్రచారం సాగించడంతో ప్రత్యర్థ పార్టీలకు అర్థం కాని పరిస్థితి ఏర్పడిందని ప్రచారభోగట్టా. తొలుతుగా అల్లూరు మండలం నాగులుదేవిగుంట గ్రామంలో శంఖారావానికి నాంది పలికారు. తన తండ్రి ఆదినారాయణ రెడ్డి ఊపిరి పీల్చిన గడ్డపై శంఖారావాన్ని పూరించి జై కేతనాన్ని ఎగరవేశారు. తదుపరి పడమర గోగులపల్లి, తూర్పు గోగులపల్లి దళితవాడ గ్రామాలలో సాగించిన యాత్రలో అశేష ప్రజానీకం అధిక సంఖ్యలో చేరుకోవడంతో ఇరుపార్టీలలో ఆందోళన నెలకొంది. వ్యక్తిగత చరిష్మాతో స్వతాహగా ఓటు బ్యాంకు కలిగిన నాయకుడంటూ వ్యాఖ్యానించారు. ఇదిలా ఉండగా పర్యటనలో మహిళలే స్వచ్ఛందంగా విచ్చేసి పూల వర్షం కురిపించి మంగళ హారతులతో బ్రహ్మరథ పట్టడం విశేషం. ప్రధాన పార్టీ నేతలు శంఖారావ కార్యక్రమంపై ఎప్పటికప్పుడు ఆరా తీస్తూ ఎవరెవరు పాల్గొంటున్నారో పూర్తిస్థాయిలో విచారిస్తున్నారు. ఇప్పటికే తదితర ముఖ్య నేతలతో రహస్య మంతనాలు జరుపుపుతున్నారని కొందరు ఎద్దేవా చేస్తున్నారు. రాష్ట్రంలో విలువలతో కూడిన రాజకీయాలు చేసిన గొప్ప వ్యక్తి కాటంరెడ్డి కాగా అలాంటి ఆయన్ని ఎంతోమంది నాయకులు నమ్మించి మోసం చేశారని విచారం వ్యక్తపరిచారు. మోసపోవడం తప్ప మోసం చేసిన దాఖలు లేవని వెల్లడించారు. గతంలో బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఇందిరమ్మ ఇళ్లను విరివిగా మంజూరు చేయించారన్నారు. అప్పటి ముఖ్యమంత్రి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డితో వెంటనే మాట్లాడి ఇరిగేషన్ అధికారులను హుటా హుటిన పురమాయించి కాలువల్లో పూడిక తీయించి దగదర్తి -రాచర్లపాడు (డిఆర్) ఛానల్ ద్వారా సాగునీటిని చెరువులలో సమద్ధిగా నింపి రైతు బాంధవుడుగా గుర్తుండి పోయారన్నారు. వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్న రైతుల సమస్యలపై 2వ కారు వ్యవహారంలో బుచ్చిరెడ్డిపాలెం, అల్లూరు, దగదర్తి, బోగోలు, కావలి ప్రాంత రైతుల కోసం జిల్లా ఇరిగేషన్ కార్యాలయం వద్ద భారీస్థాయిలో ధర్నాలు చేపట్టి రైతులకు సాగునీరు అందించి చరిత్ర సృష్టించారని ఆయన అనుచరగణం పేర్కొన్నారు. అలాంటి నేత శంఖారావంతో ముందుకు వెళుతున్న తరుణంలో ప్రజల ఆధరాభిమానాలు మెండుగా ఉంటాయని సన్నిహితులు ఘంటాపథంగా చెబుతున్నారు. గతంలో ఉప్పు రైతులు యూనిట్ కి విద్యుత్ ధర 4 రూపాయల 16 పైసలు చెల్లించేవారని ఆనాటి ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డితో మాట్లాడి కేవలం యూనిట్ ధర 1 రూపాయి 6 పైసలకు తీసుకువచ్చి రాష్ట్రంలో ఉప్పు రైతులందకి మేలు చేసి చరిత్ర సృష్టించారన్నారు. నియోజకవర్గ ప్రజలు పనిచేసే వ్యక్తి కోసం ఆరాటపడుతున్నారని గత స్మృతులను నెమరు వేసుకుంటే శాశ్వత కట్టడాలు కట్టించిన నాటి మేటి దిట్టగా విష్ణువర్ధన్ రెడ్డి ఉన్నారని భరోసా వ్యక్తం చేస్తున్నారు. అప్పటి ఎన్నికల్లో ఆత్మకూరులో కొమ్మి లక్ష్మయ్య నాయుడు అనూహ్య విజయం సాధించాడని అదే తరహాలో ప్రజల ఆశీస్సులతో ఇండిపెండెంట్ అభ్యర్థిగా కావలి ఎంఎల్ఎగా గెలుపొందే అవకాశాలు నూరుశాతం ఆయనకే ఉన్నాయని అభిమానులు తెలియపరుస్తున్నారు.

నేడు 'మా నమ్మకం నువ్వే జగనన్న'

ప్రజాశక్తి-అనంతసాగరం
ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా రూపొందించిన 'మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాన్ని' సోమవారం మండలంలోని సోమశిల, మంచాలపల్లి గ్రామాల్లో నిర్వహిస్తున్నట్లు సచివాలయ మండల కోఆర్డినేటర్ అక్కలరెడ్డి అంకిరెడ్డి ఆదివారం ప్రకటనలో తెలిపారు. సోమశిలలో ఉదయం 10 గంటలకు, మంచాలపల్లిలో మధ్యాహ్నం 2 గంటలకు 'మా నమ్మకం నువ్వే జగన్' కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి అనంతసాగరం జెడ్‌పిటిసి, మండల అధ్యక్షురాలు, ఎంపిటిసిలు, సర్పంచులు ముఖ్యఅతిథిగా హాజరవుతారని ఆయన తెలిపారు. కార్యక్రమానికి సచివాలయ గ్రామ కన్వీనర్లు, గ్రామ వాలంటీర్లు, గృహ సారథులు హాజరుకావాలన్నారు.



జనసేన సభ్యత్వ నమోదు

ప్రజాశక్తి-అల్లూరు
మండల కేంద్ర స్థానిక ఆక్స్‌ఫర్డ్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ వద్ద ఆదివారం జనసేన పార్టీ ఆధ్వర్యంలో 3వ విడత క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా మండల కన్వీనర్ కారుమంచి కార్తీక్‌శర్మ మాట్లాడుతూ జనసేన పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటుందన్నారు. పార్టీ అధినేత కార్యకర్తల కోసం ఎంతో శ్రమిస్తున్నానని తెలిపారు. కార్యకర్తలు ఎవరైనా ప్రమాదవశాత్తు మరణిస్తే రూ.5 లక్షలు అలాగే ఏదైనా హాస్పిటల్లో వైద్యం పొందేందుకు రూ.10 వేల నుండి రూ.50 వేల వరకు ఆర్థికసాయం అందిస్తున్నట్లు వివరించారు. కార్యక్రమంలో నాని, సుబ్ర హ్మణ్యం, శ్రీకాంత్, రవి తదితరులున్నారు.

హాట్‌బాక్స్‌లు పంపిణీ

ప్రజాశక్తి-ఆత్మకూర్ అర్బన్
నెల్లూరుపాలెం టిడ్కో అపార్ట్‌మెంట్ పరిధిలో ఆదివారం రిలీఫ్ గాస్పెల్ ట్రస్ట్ కె.స్టీఫెన్ ఆధ్వర్యంలో దాతలు రమేష్ పాస్టర్ (చెన్నై), డాక్టర్ ఎస్‌కె.ఖాజా రహమతుల్లా(డిఇఒ) పి.ఎడ్వర్డ్ (ఇఎంసి) ద్వారా టిడ్కో గృహాలలోని పేద ప్రజలకు స్టీల్ పాత్రలు, హాట్ బాక్స్‌లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా స్టీఫెన్ మాట్లాడుతూ ఇంకా కొందరు దాతలు ద్వారా అనేక కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. కార్యక్రమంలో పెంచలయ్య, మల్లికార్జున పాల్గొన్నారు.

మహాసభలను విజయవంతం చేయాలి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్
మార్చి 5, 6 తేదీల్లో జరిగే రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కేకే రాజగోపాలచార్యులు, ఎస్ చంద్రమౌళి పిలుపునిచ్చారు. ఆదివారం ఆత్మకూరు పర్యటించిన వారు అలాగే అపస్ ఎంఎల్‌సి అభ్యర్థి కొట్టుబోయిన బ్రహ్మానందంకు ప్రథమ ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలన్నారు.

ఎన్నికల కోడ్‌తో స్పందన రద్దు

ప్రజాశక్తి-కావలి
ఎంఎల్‌సి ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున సోమవారం జరగాల్సిన ప్రజా విజ్ఞప్తుల దినం (స్పందన) కార్యక్రమం రద్దు చేసినట్లు ఆర్‌డిఒ వి.కె.శీనానాయక్ ప్రకటనలో తెలిపారు. కనుక ప్రజలు, అర్జీదారులు ఎంఎల్‌సి ఎన్నికలు ముగిసే వరకు స్పందన కార్యక్రమం జరగదని, ప్రజలు అర్థం చేసుకోవాలని కోరారు.